పాతవే.. కొత్త హంగులతో

నాడే సర్వం సిద్ధం.. నేడు భూమి పూజలు!

పారిశ్రామిక వాడలకు బీఆర్ఎస్ హయాంలోనే భూసేకరణ

ఇప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసిన టీజీఐఐసీ

వాటినే హడావుడితో ప్రారంభిస్తున్న కాంగ్రెస్ సర్కారు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ సర్కారు రాబట్టిన పెట్టుబడులు ఒక్కొక్కటిగా ఫలితాలనిస్తున్నట్టుగానే, అప్పట్లో అభివృద్ధి చేసి పంపిణీ కాకుండా ఉన్న పారిశ్రామిక వాడలు కూడా ఇప్పుడు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే గతంలో భూసేకరణ జరిపిన నాలుగు కొత్త పారిశ్రామిక వాడల అభివృద్ధి పనులను టీజీఐఐసీ చేపట్టింది. ఇందులో ఒకటైన "మొబిలిటీ వ్యాలీ పార్క్"కు మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ చేశారు.

ఇదీ సంగతి..

తెలంగాణలో పారిశ్రామిక రంగాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అప్పట్లో కేసీఆర్ సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా 28,458 ఎకరాల విస్తీర్ణంలో 156 పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేసింది. ఇందులో ఇంకా 5,730 ఎకరాలు పంపిణీ చేయాల్సి ఉంది. సైబరాబాద్, మేడ్చల్-సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, పటాన్‌చెరూ, శంషాబాద్, యాదాద్రి, ఖమ్మం, వరంగల్ తదితర జోన్లను ఏర్పాటుచేసి అక్కడి ప్రభుత్వ భూములను పరిశ్రమల కోసం రిజర్వు చేసింది. అంతేకాదు 1,45,682.99 ఎకరాల ఉపయోగం లేని ప్రభుత్వ భూములను పరిశ్రమల కోసం గుర్తించింది. దీన్ని పరిశ్రమల ల్యాండ్ బ్యాంక్‌గా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా నాలుగు పారిశ్రామిక వాడలను అందుబాటులోకి తెస్తున్నారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో 862 ఎకరాల్లో రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ "మొబిలిటీ వ్యాలీ పార్క్"ను అభివృద్ధి చేస్తున్నది. అలాగే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం గ్రామ పరిధిలో సుమారు 300 ఎకరాల్లో పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఫేజ్-1 అభివృద్ధిలో భాగంగా రూ.14.06 కోట్లతో ఇంటర్నల్ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రామం పరిధిలోని సుమారు 60 ఎకరాల్లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-2 అభివృద్ధి పనులు చేపట్టారు. ఇంటర్నల్ రోడ్లు, కల్వర్టులు, లైటింగ్ తదితర పనుల కోసం రూ.34.11 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇక వరంగల్ జిల్లా గీసుకొండలో సుమారు 1,350 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను బీఆర్ఎస్ సర్కారు ప్రతిపాదించి భూసేకరణ నిర్వహించింది. ఇందులో మొదటి దశ ఇప్పటికే పూర్తవగా, రెండో దశలో భాగంగా సుమారు 350 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ క్లస్టర్ కోసం రూ.5.81 కోట్లతో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ నాలుగు ఇండస్ట్రియల్ పార్క్‌లకు గతంలోనే భూసేకరణ పూర్తిచేయగా, ఇటీవల ప్లాట్ల కేటాయింపును చేపట్టారు. ఓ వైపు ప్లాట్లు విక్రయిస్తూనే మరోవైపు ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టారు.

ప్రస్తుతం భూములు కేటాయిస్తున్న గత సర్కారు ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడలు..

- వికారాబాద్ జిల్లా ఎనకతల గ్రామంలో 862 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న మొబిలిటీ వ్యాలీ పార్క్
- మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం మాదారంలో 300 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-1
- యాదాద్రి జిల్లా దండుమల్కాపూర్‌లో 60 ఎకరాల్లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్-2
- వరంగల్ గీసుకొండలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఫేజ్-2లో 350 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్

బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామిక వాడల అభివృద్ధి ఇలా..

- పరిశ్రమల ల్యాండ్ బ్యాంక్ - 1,45,682.99 ఎకరాలు
- ఆయా జిల్లాల్లో అభివృద్ధి చేసిన పారిశ్రామిక వాడలు - 156
- వివిధ పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల కోసం అభివృద్ధి చేసిన భూమి - 28,458 ఎకరాలు
- ఇంకా పంపిణీ చేయాల్సిన భూమి - 5,730 ఎకరాలు

ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక వాడలు: శ్రీధర్ బాబు

తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వీటిలో ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. "మొబిలిటీ వ్యాలీ పార్క్"కు భూమి పూజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీనివల్ల రెండేండ్లలో రూ.5 వేల కోట్ల పెట్టుబడులు, దాదాపు 25 వేల మంది యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నట్టు మంత్రి వివరించారు. కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

సింగరేణి అధికారులకు పీఆర్పీ వచ్చేనా?

కోలిండియా ఇచ్చినా.. చెల్లించని సంస్థ యాజమాన్యం

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) ఇంకా అందలేదు. బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థయైన కోలిండియా తన సిబ్బందికి పీఆర్పీ ఇచ్చినా సింగరేణి మాత్రం ఇంతవరకు చెల్లించలేదని అధికారులు వాపోతున్నారు. సంస్థ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పీఆర్పీని తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సింగరేణిలో పనిచేసే అధికారులకు సంస్థ పనితీరు, పనిచేస్తున్న గని, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఈ పీఆర్పీని ఏటా చెల్లిస్తారు. అయితే నిరుడు పీఆర్పీ చెల్లించకపోవడంతో కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించారు. బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 22 వరకు ఏటా చెల్లించారు. 2022-23కు మాత్రం ఆగింది. కాగా, 2007-14 వరకు రూ.65 కోట్లు, 2022 -23కాలానికి రూ. 115 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. సంస్థ పరిధిలో 2,500మంది అధికారులున్నారు. దీంతో పీఆర్పీ కింద ఒక్కో అధికారికి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వచ్చే అవకాశం ఉన్నదని అంచనాలేసుకుంటున్నారు.

చౌకైన చేతక్ ఈ-స్కూటర్

ప్రారంభ ధర రూ.1.1 లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని బజాజ్..నయా చేతక్ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. చెతక్ 3503 పేరుతో పిలిచే ఈ స్కూటర్ ధర రూ.1.10 లక్షలుగా నిర్ణయించింది. కంపెనీ విడుదల చేసిన చౌకైన స్కూటర్ ఇదే కావడం విశేషం. 3.5 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 155 కిలోమీటర్ల ప్రయాణించనున్నది. గంటకు 63 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఈ స్కూటర్‌లో 35 లీటర్ల స్టోరేజీ ఉంటుందని పేర్కొంది. గతంలో సంస్థ విడుదల చేసిన 3501 మాడల్ కంటే ఈ నూతన మాడల్ రూ.20 వేలు తక్కువకే లభించనున్నది. కలర్ ఎల్‌సీడీ డిస్ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీ, 3.25 గంటల్లో బ్యాటరీ 80 శాతం రీచార్జికానున్నది.

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న ఆలయ సమీపంలో ఉన్న గౌరాయపల్లిలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం అధ్యయనంలో 17వ శతాబ్దానికి చెందిన పులివేట వీరగల్లులు బయటపడ్డాయి. - కొమురవెల్లి

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

- పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్
- ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో అభివాదం చేస్తున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు

కవాడిగూడ, ఏప్రిల్ 29: రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పోతుల నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీజీఈఈజేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, సీఐటీయూ నాయకుడు వీఎస్ రావు, సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలను పనిచేయనివ్వకుండా కేంద్రం అడ్డుకుంటున్నదని ఆరోపించారు. సీపీఎస్ రద్దుపై రాష్ట్రాలను మాట్లాడకుండా చేస్తున్నదని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులను మానుకోవాలని హితవుపలికారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకుడు వీఎస్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పనిచేస్తున్నాయని, ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికుల సంక్షేమం కోసం పనిచేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలని, గద్దె దించే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. పోతుల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ నాయకులు కృష్ణమూర్తి, ఎం నరహరి, డాక్టర్ ఎల్ అరుణ, కమల కుమారి, సీతారాం, ప్రభాకర్ నాయర్, మచ్చా రంగయ్య, కే నాగేశ్వర్‌రావు, స్వరాజ్‌కుమార్, జనార్దన్, నర్సింగ్‌రావు, రామారావు, రమేశ్, రాధాకృష్ణ, శ్యాంసుందర్, కృష్ణమోహన్, అశోక్ పాల్గొన్నారు.

బోగస్ సర్టిఫికెట్లతో ఆర్మీ ఉద్యోగాలు

- ఆదిలాబాద్ జిల్లావాసులుగా ధ్రువీకరణపత్రాలు
- నకిలీ సర్టిఫికెట్లు పొందిన ఇతర రాష్ట్ర యువకులు



తప్పుడు ధ్రువీకరణ పత్రాలపై ఫిర్యాదు చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రామారావు

ఇచ్చోడ, ఏప్రిల్ 29 : ఇతర రాష్ట్రాలకు చెందిన యువకులు ఆదిలాబాద్ జిల్లావాసులుగా తప్పుడు నివాస ధ్రువీకరణ పత్రాలు సృష్టించి బీఎస్ఎఫ్‌లో ఉద్యోగాలు పొందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉద్యోగం పొందిన ముగ్గురిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌బీ, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. వివరాలిలా .. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ఇస్లాంనగర్ నుంచి 14 మంది, కోకస్‌మన్నూర్ నుంచి ఒకరు, సిరికొండ మండలం పొన్న నుంచి ఒకరు నకిలీ నివాస ధ్రువీకరణపత్రాలతో ఆర్మీలో ఉద్యోగాలు సాధించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుంచి ఉద్యోగాలు పొందగా.. ఎంపికైనవారి సర్టిఫికెట్ల విచారణ కోసం అధికారులు రాగా తమ గ్రామాల నుంచి ఎవరూ ఆర్మీకి ఎంపిక కాలేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇస్లాంనగర్ నుంచి సూరజ్, బిపిన్, అతుల్‌కుమార్, రాజ్‌కుమార్, అంకిత్ , దీపక్‌కుమార్, జైనూల్, మిరాజ్ , అసద్‌ఖాన్, వినయ్‌వర్మ, నాగేంద్ర, అబిద్‌ఖాన్, శుభాందుబే, కుల్దీప్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరి ధ్రువీకరణ కోసం పోలీసులు ఎంక్వైరీ చేయగా నకిలీవిగా నిర్ధారణ అయింది. మీసేవ సెంటర్ నుంచి ఈ వ్యవహారం నడిచినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇస్లాంనగర్‌కు చెందిన సహాని సూరజ్, కోకస్‌మన్నూర్‌కు చెందిన గజేందర్, దిగ్విజయ్ విసుకర్మపై రెవెన్యూ, ఎస్‌బీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

తెలంగాణ ఇసుక రీచ్‌లపై ఏపీ పోలీసుల దాడులు

- రీచ్‌లో సరిహద్దు గొడవ
- డ్రైవర్లను కొట్టి ట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

రాజోళి, ఏప్రిల్ 29 : తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, నిర్మాణ పనులకోసం జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం తూర్పుగార్లపాడు శివారులో తుంగభద్ర నది వద్ద ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నవారికి ఇసుకను తరలించుకునేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. తూర్పుగార్లపాడు రీచ్ విషయంలో ఏపీ పోలీసులు.. స్థానికులకు మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతున్నది. మంగళవారం తూర్పుగార్లపాడుకు చెందిన రెండు ట్రాక్టర్లు ఆన్‌లైన్ బుకింగ్‌తో తుంగభద్ర నదిలో దిగగా ఏపీ పోలీసులు, ఒక గ్రామానికి చెందిన వ్యక్తులు ట్రాక్టర్ డ్రైవర్లపై దాడి చేసి ట్రాక్టర్లను కర్నూల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నా స్థానిక అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు.

ఉధృతంగా కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె

- మెట్టుదిగని కాంగ్రెస్ ప్రభుత్వం
- 11వ రోజుకు నిరవధిక సమ్మె
- మద్దతు తెలుపుతున్న రాజకీయ పార్టీలు
- అయినా చర్చలకు పిలువని రాష్ట్ర సర్కారు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : కాంట్రాక్టు అధ్యాపకుల పోస్టులను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంలో కాంగ్రెస్ పాలకులు మెట్టు దిగకపోవడంతో కాంట్రాక్టు అధ్యాపకులు రగిలిపోతున్నారు. వర్సిటీల్లోని అసిస్టెంట్ అధ్యాపకుల పోస్టుల కోసం ప్రభుత్వం జీవో-21 విడుదల చేసింది. దీంతో 12 యూనివర్సిటీల్లో రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్న వారి పోస్టులు ప్రమాదంలో పడ్డాయి. వాటిని రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో తమ పోస్టులు క్రమబద్ధీకరించాలని 11 రోజులుగా తెలంగాణ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. వర్సిటీలవారీగా బ్యానర్లతో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. సమ్మెకు బీఆర్ఎస్ సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. అధికార పార్టీకి చెందిన కేకే, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కూడా ఆ సంఘం నాయకులు చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్ సర్కారు ఒక్క మెట్టు కూడా దిగకుండా.. కనీసం చర్చలు జరుపకుండా.. పూర్తి నిర్లక్ష్యం వహిస్తుండటంపై మండిపడుతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు వెనక్కి తగ్గేదే లేదని ఆ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ ధర్మతేజ, పరశురామ్, విజేందర్ రెడ్డి, కుమార్, గోపకాని ఆనంద్, ఈ ఉపేందర్, వెల్పుల కుమార్ స్పష్టంచేస్తున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఏరోసిటీ

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 29 : హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏరోసిటీ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎమ్మార్ ఎయిర్‌పోర్టు ల్యాండ్ డెవలప్‌మెంట్ సీఈవో అమన్‌కపూర్ మాట్లాడుతూ.. తయారీ ఎగుమతులను పెంపొందించాలనే ఉద్దేశంతో విమానాశ్రయంలో ఏరోసిటిని ప్రారంభించినట్టు తెలిపారు. 1.2 లక్షల చదరపు అడుగల విస్తీరణంలో 4.11 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ గ్రేడ్-ఏ స్థాయి తయారీ కేంద్రంతో పరిశోధన అభివృద్ధి, తయారీ అవసరాలను తీర్చేందుకు దోహదపడనున్నట్టు వివరించారు.

ఆజాద్ ఇంజినీరింగ్ లీన్ ప్లాంట్

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ మరో మైలురాయిని సాధించింది. హైదరాబాద్‌లోని తునికిబొల్లారం వద్ద లీన్ తయారీ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా జీఈ వెర్నోవా స్టీమ్ పవర్ సర్వీసెస్‌తో కలిసి ఈ యూనిట్‌ను నెలకొల్పినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో వరల్డ్-క్లాస్ తయారీ సెంటర్‌గా తీర్చిదిద్దినట్టు, అంతర్జాతీయంగా ఏరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఆయిల్, గ్యాస్ రంగాలకు చెందిన గ్లోబల్ సంస్థలకు సరఫరా చేయడానికి వీలు పడనున్నదని పేర్కొన్నారు.



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00AM,6.00PM
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.25,12.55,3.25,8.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.05,1.55,7.40,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.00,7.40,10.30
PVR ఇన్‌ఆర్బిటమాల్ - మాదాపూర్ 10.25,2.20,5.10,8.00,10.50
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.10,2.00,4.50,7.40,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.50,4.40,7.30,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.30,2.20,5.10,8.00,10.50
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 11.00,1.50,5.00,7.40,10.50
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.20
PVR బకాన్ - హైటెక్ సిటీ 11.00,1.50,7.40,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.00,7.10,10.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,2.00,8.10,11.00
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.25,12.55,3.25,8.30,11.00
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.30,2.20,5.10,8.00,10.50
Cinepolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 11.30,2.20,5.10,8.00,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ముక్తా సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.30,7.00,10.00
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.00AM,6.00PM
తాక్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
SVC లక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కళ్యాణ్‌నగర్ 11.15,2.15,6.30,9.30
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
Cinepolis సుధ - శాలిబండ 12.00,2.50,5.40,8.30,11.20
Cinepolis టీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 10.30,11.30,1.20,2.20,4.10, 5.10,7.00,8.00,9.50,10.50
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,4.50,7.40,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,1.55,7.40,10.30
INOX సత్వనెక్లెస్ మాల్ - కూడాగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,2.10,5.00,7.50,10.40
MIRAJ ఏరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ ఏరజ్ సినిమాస్ - విడిసిఎల్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ ఏరజ్ సినిమాస్ - చందానగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,1.50,4.40,7.30,10.20
MIRAJ లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.00,1.50,4.40,7.30,10.20
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,10.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,1.05,4.30,7.20,10.30
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సర్కిక 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణమధ్యాహ్నతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ASIAN బిసి స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.55,7.55,10.55
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.25,10.20
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.10,2.00,4.50,7.40,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.20
SHAH షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 11.00,4.30,7.30,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.45,5.15,8.00,10.55
ASIAN సినీమార్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
విఎల్‌యస్ శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్పష్ట ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00AM,6.00PM
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00AM,6.00PM

అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్

బెంగళూరు, ఏప్రిల్ 29: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా మళ్లీ గ్రేట్ సమ్మర్ సేల్ ఆఫర్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మే 1న మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభంకానున్న సమ్మర్ సేల్‌లో అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ పరికరాలపై భారీగా డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. సామ్‌సంగ్‌తోపాటు టీసీఎల్, టాటా ఉత్పత్తులపై 50 శాతం వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. ఈ సమ్మర్ సేల్‌లో భాగంగా షాపింగ్, బుకింట్ టికెట్స్, బిల్లుల చెల్లింపులపై రూ.5 వేల వరకు రివార్డును కూ